This Question Paper consists of 32 questions 8 printed pages.
8 పుటలున్న ఈ ప్రశ్నపత్రములో 32 ప్రశ్నలున్నవి.

Roll No.
రోల్ నెం.

**Code No.** **65/S/A/T**
కోడ్ నెం.
**Set /** సెట్ **A**

# TELEGU
# తెలుగు
# (205)

Day and Date of Examination ..................................................
(పరీక్ష యొక్క తేదీ మరియు సమయము)

Signature of Invigilators 1. ..................................................
(ఇన్విజిలేటర్ల యొక్క సంతకము)

2. ..................................................

---

**సూచనలు:**

1. అభ్యర్థి తన రోల్ నంబరు ప్రశ్నాపత్రం తొలి పుటపై వేయాలి.
2. ప్రశ్నాపత్రం లోని మొత్తం పుటల సంఖ్య ప్రశ్న పత్రం తొలి పుట పై భాగం లోని పుటల సంఖ్యతో సరిపోయిందో లేదో సరి చూచుకోవాలి. ప్రశ్నలు వరుస క్రమంలో ఉన్నది లేనిది కూడా సరిచూచుకోవాలి.
3. సంక్షిప్త (ఆబ్జెక్టివ్) ప్రశ్నలలో ప్రతి ప్రశ్నకు (A), (B), (C) మరియు(D) అనే నాలుగు జవాలున్నాయి. సరైన సమాధానం గుర్తించి, మీ కిచ్చిన సమాధాన పత్రంలో రాయాలి.
4. సంక్షిప్త ప్రశ్నలకు వేరుగా సమయం కేటాయించలేదు. అన్ని ప్రశ్నలకు నిర్ణీత గడువు లోపల జవాబులు రాయాలి.
5. సమాధానాల పుస్తకంలో ఎటువంటి గుర్తులు, సంజ్ఞలు, రోలు నంబరు వేయరాదు. దీన్ని అతిక్రమించిన వాళ్ల అనర్హులుగా గుర్తింపబడతారు.
6. ప్రశ్నపత్రం కోడ్ నెం. 65/S/A/T సెట్ A సమాధాన పత్రం మీద రాయాలి.

# TELEGU

## తెలుగు

## (205)

సమయం 3 గంటలు ] [ గరిష్ఠ మార్కులు : 100

**గమనిక :** (i) అన్ని ప్రశ్నలకు జవాబులు రాయండి.

(ii) అన్ని ప్రశ్నలకు మార్కులు సూచించబడ్డాయి.

(iii) నిర్దేశిత సమయంలోనే జవాబులు రాయాలి.

బహుళైచ్ఛిక ప్రశ్నలు వీటి సమాధానాలు మీ సమాధాన పుస్తకంలో రాయండి.

**1.** ''సాధనమున పనులు సమకూరు ధరలోన'' –– అన్న కవి: 1

(A) మారన (B) బద్దెన

(C) భర్తృహరి (D) వేమన

**2.** ఆశ్చర్యార్థకం తర్వాత ఉంచవలసిన గుర్తు 1

(A) ! (B) ?

(C) . (D) ,

**3.** 'జన్మభూమి' గేయ రచయిత 1

(A) గురజాడ అప్పారావు (B) రాయప్రోలు సుబ్బారావు

(C) నాయని సుబ్బారావు (D) కందుకూరి విరేశలింగం

**4.** భిన్న సంస్కృతులకు, సాంప్రదాయాలకు కాణాచియైన దేశం 1

(A) భారతదేశం (B) బంగ్లాదేశ్

(C) చైనా (D) నేపాల్

**5.** పూనాలో ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ ఎన్నవ సమావేశం జరిగింది? 1

(A) 35వ (B) 36వ

(C) 37వ (D) 38వ

**6.** ''ఎందుకు పారేస్తాను నాన్నా'' కథా రచయిత 1

(A) గురజాడ అప్పారావు
(B) కాళీపట్నం రామారావు
(C) చాగంటి సోమయాజులు
(D) రావిశాస్త్రి

**7.** దాశరథిని కలాప్రపూర్ణ బిరుదుతో గౌరవించిన విశ్వవిద్యాలయం? 1

(A) ఉస్మానియా విశ్వవిద్యాలయం
(B) మద్రాసు విశ్వవిద్యాలయం
(C) కాకతీయ విశ్వవిద్యాలయం
(D) ఆంధ్ర విశ్వవిద్యాలయం

**8.** ''నేనురా తెలంగాణా నిగళాలు తెగగొట్టి .......... '' అన్న కవి? 1

(A) దాశరథి
(B) కాళోజి
(C) వట్టికోట
(D) పొట్లపల్లి

**9.** ''స్వభాష'' రచయిత ? 1

(A) దాశరథి కృష్ణమాచార్యులు
(B) గుఱ్ఱం జాషువా
(C) పానుగంటి లక్ష్మీనరసింహరావు
(D) రాయప్రోలు సుబ్బారావు

**10.** అమరావతి ప్రాంతం ఇక్కడ ఉంది. 1

(A) గోదావరి తీరం
(B) పెన్నా తీరం
(C) గంగా తీరం
(D) కృష్ణా తీరం

**11.** బాపూజీ స్వతంత్ర్య సమరం ఏ విధంగా సాగించారు? 5

లేదా

మీ పాఠమాధారంగా దుర్గాబాయి వ్యక్తిత్వాన్ని వివరించండి.

**12.** గిరిజనుల సంస్కృతిని వివరించండి. 5

లేదా

సీతా స్వయంవరాన్ని గురించి వర్ణించండి.

**13.** జంఘాల శాస్త్రి ఉపన్యాసాన్ని వివరించండి. 4

లేదా

'ఎందుకు పారేస్తాను నాన్నా' కథాంశాన్ని వివరించండి.

**14.** శాస్త్రదృష్టి అంటే ఏమిటో వివరించండి. 4

లేదా

'బోయి భీమన్న' గురించి తెలపండి.

**15.** వేమన భాషల గురించి ఏమని చెప్పాడు? 4

లేదా

రాయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించండి.

**16.** కింది వాటిల్లో ఆరింటికి జవాబు రాయండి. 18

(అ) శైలి అంటే ఏమిటో వివరించండి.

(ఆ) దేశమంటే గురజాడ భావనను వివరించండి.

(ఇ) భిన్నత్వంలో ఏకత్వమంటే ఏమిటి? ఒక ఉదాహరణ ఇవ్వండి.

(ఈ) కృష్ణుని చదువు ఏ విధంగా జరిగింది?

(ఉ) పరభాషా పాండిత్యం రావాలంటే ఏం చేయాలి?

(ఊ) లలిత కళలు ఎన్ని? అవి ఏవి?

(ఎ) ''గుర్రం జాషువా'' గురించి మీకు తెలిసిన విషయాలను వివరించండి.

(ఏ) తాళ్ళపాక తిమ్మక్క రచనను గురించి వివరించండి.

(ఐ) ''ఆంధ్ర మహిళా సభ'' ప్రాధాన్యతను తెలపండి.

(ఒ) శివ తాండవాన్ని గురించి వర్ణించండి.

**17.** కింది పద్యాల్లో ఒక దానికి ప్రతిపదార్థ తాత్పర్యము రాయండి. 5

తనయుడు గాడు శాత్రవుడు దానవ భర్తకు వీడు దైత్యచం
దనవనమందు గంటకయుత క్షితిజాతము భంగి బుట్టినా
డనవరతంబు రాక్షస కులాంతకు బ్రస్తుతి సేయుచుండ దం
డనమున గాని శిక్షలకు డాయడు పట్టుడు కొట్టుడుద్ధతిన్

లేదా

కొంకక సావధానమతి గూర్చి వినుండిదె, మత్కుమారికై
యుంకువ సేసినాడ వివిధోజ్జ్వలమైన ధనంబు, గాన నీ
శంకరు చాపమెక్కిడిన సత్త్వఘనుండగు వానికిత్తు నీ
పంకజనేత్ర సీత, నరపాలకులారా! నిజంబు సెప్పితిన్

**18.** పార్వతీశం పాత్రను గురించి వివరించండి. 5

లేదా

ఇప్పటి సమాజంలో పార్వతీశం అవసరాన్ని గుర్తించండి.

**19.** చెన్నపట్నంలో పార్వతీశం అనుభవాలను వివరించండి. 4

లేదా

బారిష్టరు చదువు కోసం పార్వతీశం పడ్డ పాట్లను తెలపండి.

**20.** కింది వాటిల్లో రెండింటికి జవాబులు రాయండి : 6

(క) పార్వతీశం తండ్రికి రాసిన ఉత్తరంలోని విషయాలు

(ఖ) విదేశీ యానం అనుభవాలు

(గ) పార్వతీశం పుట్టిన ఊరు, జీవన స్థితి గతులు

**21.** కింది వాటిల్లో ఒక దానికి 10 వాక్యాల జవాబులు రాయండి : 3

(క) విద్యార్థులు – రాజకీయాలు

(ఖ) నేటి సినిమాలు, విద్యార్థులపై వాటి ప్రభావం

(గ) విజ్ఞానాన్ని పెంపొందించుకునే దిశలో నేటి విద్యార్థులు చేయవలసిన తక్షణ కర్తవ్యాలు

**22.** ఈ కింది పద్యానికి భావం రాయండి : 3

(క) ఎంత చదువు చదివి ఏమి విన్నా గాని

హీనుడవ గుణంబు మానలేడు
బొగ్గు పాల కడుగ పావునా మలినంబు
విశ్వదాభిరామ వినురవేమ

లేదా

(ఖ) పోతన 15వ శతాబ్దానికి చెందినవాడు. ఈయన తల్లి లక్కమాంబ, తండ్రి కేసన. పోతనకు ''సహజకవి'' అనే బిరుదు ఉంది. ఈయన రాసిన భాగవతం తెలుగులో విస్తృత ప్రచారం పొందింది. భోగినీ దండకము, వీరభద్ర విజయము కూడ పోతన రచించారు.

ప్రశ్నలు:

(అ) పోతన ఏ శతాబ్దానికి చెందినవాడు?

(ఆ) పోతనకు ఉన్న బిరుదు ఏమిటి?

(ఇ) వీరు రచించిన ఏ కావ్యం తెలుగులో విస్తృత ప్రచారం పొందింది?

**23.** (క) కింది వాటిల్లో రెండింటికి అర్థాలు రాసి, వాటిని స్వంత వాక్యాల్లో ప్రయోగించండి. 4

(i) చిమ్మ చీకటి

(ii) స్వర్గ సౌఖ్యాలు

(iii) కీర్తి పతాక

(iv) ఆ చంద్రార్కము

లేదా

(ఖ) కింది వాటిల్లో రెండింటిని సోదాహరణంగా వివరించండి.

(i) వాక్యం

(ii) ఆగమం

(iii) సమాసం

(iv) సంధి

**24.** అతిశయోక్తి అలంకారాన్ని వివరించండి 2

లేదా

ఉపమాలంకారాన్ని తెలుపుతూ ఒక ఉదాహరణ ఇవ్వండి.

**25.** చంపకమాల పద్య లక్షణాలను తెలపండి 3

లేదా

''చెప్పుల కాళ్ళతోడ జని సీమనృపాలుని సౌధ సీమలో'' ఈ పద్యపాదంలోని గణాలు గుర్తించి, ఏ పద్య పాదమో తెల్పుతూ లక్షణాలు రాయండి.

**26.** కింది వాటిల్లో రెండు సమాసాలు వివరించండి. 2

(క) పంకజ నేత్ర

(ఖ) రాజకుమారులు

(గ) సుందర నిర్మాణాలు

(ఘ) పాండు నందనులు

**27.** కింది పదాల్లో రెండింటికి సంధి విశేషాలు తెలపండి. 2

(క) శాఖోపశాఖలు

(ఖ) సమర్థుండగుటన్

(గ) ప్రథమాంధ్రుడు

(ఘ) అక్కాంచన

లేదా

రాము ఒక పాడుపడిన బావిగట్టు మీద కూర్చొని బిగ్గరగా ఏడుస్తున్నాడు.
ఈ పై వాక్యంలోని భాషా భాగాలను గుర్తించండి.

**28.** కింది వాటిల్లో ఒక దానికి వ్యుత్పత్తి, అర్థం రాయండి. 1

(క) ఖగము

(ఖ) సుపర్ణుడు

(గ) అమరులు

(ఘ) వార్ధి

**29.** కింది పదాలకు ప్రకృతి, వికృతులు రాయండి. 2

(క) భాష

(ఖ) ధర్మము

(గ) అచ్చర

(ఘ) ఆశ్చర్యము

**30.** (క) కింది వాటిల్లో రెండింటికి పర్యాయ పదాలు రాయండి. 2

(i) మీనము

(ii) సూర్యుడు

(iii) పూవు

(iv) స్త్రీ

**31.** మీ పాఠ్యాంశం ఆధారంగా కింది ఖాళీలను పూరించండి. 3

(క) అనగననగ రాగ ____________________

(ఖ) ____________________ ఆధునిక తెలుగు వచన రచయితలలో లబ్ధ ప్రతిష్టుడు

(గ) దాశరథి పూర్తి పేరు ____________________

**32.** కింది పదాలను నిఘంటు క్రమంలో అమర్చి అర్థాలు రాయండి. 3

(క) కుడ్యము

(ఖ) పగ

(గ) కల

(ఘ) తల

(ఙ) ఫణి

(చ) దీపం

★ ★ ★